ఓటర్ లిస్టులో అవకతకులపై దృష్టి సారించండి

కలెక్టర్‌ను కోరిన దామచర్ల

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు నియోజక వర్గంలో ఓటర్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్‌ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కోరారు. కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను శుక్రవారం దామచర్ల కలిశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో చనిపోయిన మరియు డబ్బులు ఎంపీ అయినా ఓట్లు పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రతి నియోజకవర్గ ఈఆర్‌ఓ ధ్రువీకరించాలని కోరారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో ఇంకా అనేకమంది చనిపోయిన, డబుల్ ఎంట్రీలు ఉన్నారన్నారు. డ్రాఫ్ట్ జాబితా ప్రచురించే నాటికి తొలగించిన వాటిని ధ్రువీకరించాల్సిన అవసరం ఉందన్నారు. దయచేసి చనిపోయిన డబ్బులు ఎంత ఇళ్లను సంబంధించిన ఓటర్లను పూర్తిస్థాయిలో తొలగించాలని కోరారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి భవిత విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఎంఈఓ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓలు నారాయణరెడ్డి, సుబ్బారావు, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, ప్రముఖ వైద్యులు పెరుగు మురళీకృష్ణ దివ్యాంగులకు దుప్పట్లు, టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సహాయపడిన దాతలు కొనకల మెట్ల వాస్తవ్యులు మేకల తిరుపతయ్య, జి మేకపాడు గ్రామ వాస్తవ్యులు కొండయ్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్టీలు సైమన్, గోపాలబాలకృష్ణ, సిఆర్పి అక్బర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎంపీ మాగుంట జిల్లాలో పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటల నుండి తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటుగా స్థానికంగా జరిగే పలు కార్యక్రమాలలో ఎంపీ పాల్గొంటారు.

భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలం పాడు పంచాయితీలో కనిగిరి టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ రజ్జబ్‌బాషా ఆధ్వర్యంలో శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజ్జబ్‌బాషా మాట్లాడుతూ కోవిలంపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మ్యాని ఫెస్టోపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రజ్జబ్‌బాషా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తు గ్యారెంటీపై కరపత్రాలు పంపిణీ చేశారు. కోవిలంపాడు పంచాయితీ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్‌రసూల్, షేక్ చిన్న ఖాజావలి పాల్గొన్నారు.

శిద్ధా సుధీర్‌ను కలిసిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యులు శిద్ధా సుదీర్‌ను ఒంగోలులోని ఆయన నివాసంలో శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవతో సన్మానించారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి శాసనసభ్యులు ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో కళ్యాణ మండపం నిర్మాణం జరిగిందని, కానీ నేటికీ ప్రారంభానికి నోచుకోక నిరుపయోగంగా ఉందని తమరు కళ్యాణ మండపం మీద దృష్టి సారించి ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటే నారాయణస్వామి యావత్ భక్త బృందం మీకు రుణపడి ఉంటారని దారపనేని శిద్ధ సుధీర్‌కు తెలిపారు. మిరియం సుబ్బరాయుడు, నూతంగి నరసింహారావు, నూతంగి లక్ష్మీనారాయణ శిద్ధ సుధీర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

పామూరులో గంధం మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సీఎస్‌పురం రోడ్డు లోని శ్రీ హజరత్ మహబూబ్ సుభాని స్వామి దర్గా గంధమ మహోత్సవాన్ని ముస్లింలు, హిందువులు గురువారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. షేక్ గయాజ్ ఇంటి వద్ద నుండి విద్యుత్తు డెకరేషన్ మేళతాళాలతో గ్రామ ఉత్సవంగా స్వామి జెండాను దర్గా వద్దకు తీసుకొచ్చారు. షేక్ గౌస్ బాషా ఇంటి వద్ద నుంచి శుక్రవారం తెల్లవారుజామున స్వామి వారి గ్రంథమును గుర్రంపై గ్రామోత్సవముగా దర్గా వద్దకు చేర్చి భక్తులకు గంధాన్ని పంచిపెట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, జనసేన నాయకులు వై.రహిముల్లా, రుసుం ఖాజా రఫీ, యస్.కె ఖాజా రాంతుళ్ళ, పత్తు మస్తాన్, గుత్తి మహేష్, దేవరపు మాల్యాద్రి, యస్.కె చిన్న హాజరత్, పులి నాయబా, కావేరి రసూల్, టిడిపి శ్రేణులు... స్వామి వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి గంధం, ప్రసాదాలను స్వీకరించారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్ నందు ఆదివారం నిర్వహించనున్న కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్లలో ఆయన మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రతిష్టాత్మకంగా సంవత్సరానికి రెండుసార్లు పేదలను ఆదుకునేందుకు కంటి వైద్య శిబిరాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కంటి చూపు మనిషికి ప్రధానమని అటువంటి వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. కొత్తపట్నం ఎం.పీ.డీ.ఓ. కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ప్రత్యేక స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఎం.పీ.పీ లంకపోతు అంజిరెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 206 అర్జీలు వచ్చాయన్నారు. స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పరిష్కారంకాని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలని చెప్పారు. ఒకే సమస్యపై తరచూ అర్జీదారును కార్యాలయాల చుట్టూ త్రిప్పుకోరాదని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిపాలనను వికేంద్రీకరించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజా సమస్యలు కూడా స్థానికంగానే పరిష్కారం కావాలన్న లక్ష్యంతో మండల స్థాయిలో ప్రత్యేక స్పందన కార్యక్రమాల నిర్వహణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇందులో భాగంగానే జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మొత్తం మండల కేంద్రాలకు వస్తున్నట్లు చెప్పారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన అంశాలేమైనా ఉంటే తనకు తెలియజేయాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎం.పి.డి.ఓ. సుజాత, తహశీల్దార్ రమణారావు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో ఎం.ఎల్.ఏ. ప్రత్యేక సమీక్ష :-

స్పందన కార్యక్రమం అనంతరం వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో ఎం.ఎల్.ఏ. శ్రీ బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. స్థానిక సమస్యలు, పరిష్కారమవుతున్న తీరుతోపాటు మిచౌంగ్ తుఫాను వలన మండలంలో పంటలకు జరిగిన నష్టం పైనా అధికారులతో ఆయన చర్చించారు. అధికా రుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వర రావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఎం.పీ.పీ. లంకపోతు అంజిరెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించండి - మంత్రి సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎలుగుబంటి దాడిలో గాయపడిన చెవుల వెంకటేశంకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర పురపాలక పట్టణా భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆది మూలపు సురేష్ ఆదేశించారు. ఇష్టకామేశ్వరి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రొటెక్షన్ వాచర్ వెంకటేశం పై ఎలుగు దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. మెరుగైన వైద్యం కోసం అతనిని అటవీశాఖ అధికారులు హైదరాబాద్ తరలించారు. అపోలో వైద్యశాలలో శుక్రవారం శస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ అక్కడ ఉన్న బీట్ ఆఫీసర్ మదన్‌తో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందిం చాలని, ఇతర ఏదైనా సహాయం అందించాలన్నా ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయపడతామని మంత్రి సురేష్ చెప్పారు.

సమన్వయంతో ఈ - పంట నమోదు చేయాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రెవిన్యూ, ఆర్బీకే సిబ్బంది కలిసి సమన్వయంతో ఈ - పంట నమోదు చేయాలని తహశీల్దార్ డి. వరకుమార్ సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రం-2లో శుక్రవారం నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల వ్యవసాయా ధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈ - పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాల నివేదికను పై అధికారులకు పంపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎ. కోటారెడ్డి, సెరికల్చర్, ఆర్బీకే సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు
- తుఫాను బాధితులను ఆదుకోండి
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన దామచర్ల

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు నియోజకవర్గం పరిధిలో తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు వినతి పత్రం అందజేశారు. దామచర్ల మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను, మత్స్య కారులకు భరోసా ఇచ్చేందుకు ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని కొత్త పట్నం, పల్లెపాలెం, ఈతముక్కల, రాజుపాలెం, మదనూరు, వలేటివారి పాలెం, కరవది, ఉలిచి, చేజర్ల, బొద్దులూరి వారి పాలెం, గ్రామాలలో పర్యటించామన్నారు. పొగాకు, శనగ, వరి, మిర్చి, జూట్ పంటలు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గ పరిధిలో పొగాకు 510 ఎకరాలలో మిర్చి 55 ఎకరాలలో, 50 ఎకరాలలో, వరి 25 ఎకరాలలో, జూట్ 60 ఎకరాలలో నష్టం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో 7 ఎకరాలలో పంటలు దోషం అయ్యాయన్నారు. పొగాకు ఎకరాకు 25వేలు, మిర్చికి 35వేలు, శనగకు 15వేలు, బడికి 15వేలు, జుట్‌కు 10వేలు వంతున నష్టం జరిగిం దన్నారు. అలాగే మత్స్యకారుల బోట్‌లు కూడా మరమ్మత్తులకు గుర య్యాన్నారు. నష్టపోయిన పొగాకు రైతుకు ఎకరాకు రూ.25 వేలు వంచన రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని టొబాకో బోర్డు నుండి గాని ఇప్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కోళ్ల రైతుకు రూ.25 వేలు అంట నష్టపరి హారంతో పాటుగా మరో రూ.23 వేలు కవులతో కలిపి మొత్తం రూ.48 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెనగ రైతుకు ఎకరాకు రూ.15 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కౌలు రైతుకు కౌలు కిందరూ.23 అదనంగా ఇవ్వటంతో పాటు సబ్సిడీతో కూడిన విత్తనాలను అందజేయా లని డిమాండ్ చేశారు. అలాగే వరికి ఎకరాకు రూ. 15000 నష్టపరి హారం ఇవ్వాలన్నారు. మిర్చికి ఎకరాకు రూ.35వేలు నష్టపరి హారం చెల్లించాలన్నారు. కౌలు రైతుకు అదనంగా కౌలు కింద రూ.23 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే మిచాంగు తుపాన్ మూలంగా నష్టపోయిన మత్స్యకారులకు దెబ్బతిన్న బోట్లకు రూ.2 లక్షలు, పూర్తిగా దెబ్బ తిన్న బోట్లకు 95 శాతం సబ్సిడీతో కొత్త బొట్లను ఇవ్వాలన్నారు. కొత్త వలలకు రూ.25 వేలు వంతెన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు విడుదల చేయాలి

- ఎపీటీజీ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 2500 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయు లకు ఆరోగ్య కార్డులు ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు గౌరవ ముఖ్య మంత్రి వెంటనే విడుదల చేయా లని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు కె. వెంకటరావు, సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 1998 సంవత్సరం నుంచి నేటి వరకు మెడికల్ రియంబర్స్మెంట్ సౌకర్యంలేదు. 2000 సంవత్సరం నుంచి ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలేవు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

తుపాన్ బాధితులకు పరిహారం చెల్లించాలి

- రైతు సంఘం నాయకులు కే. వీరారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : మిచౌంగ్ తుపానుకు పంట నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు కే. వీరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక దర్శి చెంచయ్య భవనంలో రైతు సంఘం సమావేశం గుజ్జుల బాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వీరరెడ్డి మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండి చేయి చూపుతుందని, తుఫాన్ నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు 28, 29 తేదీలలో త్రిపురాంతకంలో జరుగుతున్నాయని అదే విధంగా రాష్ట్రం మహాసభలో జనవరి 8,9,10 తేదీలలో రాజమండ్రిలో జరుగు తున్నాయని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవటం జరుగు తుందని ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గ మహాసభలో డిసెంబర్ 24వ తేదీ కనిగిరిలో నిర్వహించాలని సమావేశం తీర్మానం చేయడం జరిగినది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టుకు సరియైన నిధులు కేటాయించకుండా, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా రెండు సొరంగాలు పూర్తయిన ప్పటికీ వెలుగొండ ప్రాజెక్టు నీళ్లను పశ్చిమ ప్రాంత ప్రజలకు, రైతులకు నీరు అందించుటలో జగన్మో హన్ రెడ్డి ప్రభు త్వం వైఫల్యం చెందినదని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి జీ.పీ.రామారావు ఏఐటీ యూసీ నాయకులు ఖాసిం వలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి. తిరుపాలు, రామయ్య, కోటేశ్వర రావు, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో ఈ నెల 22న స్పందన

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 22వ తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని మండల కేంద్రమైన వెలిగండ్ల లోని మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ జరిగే స్పందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ దినేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు వారితోపాటు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని ప్రజలు స్పందన కార్యక్ర మానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-పామూరు : సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వ వైద్యశాలను సద్వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక అంకాలమ్మ వీధిలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్వో రాజ్యలక్ష్మి పాల్గొని వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యత లేని తినుబండారాలపై జింక్ ఫుడ్, ప్లాస్టిక్ వాడకంపై వచ్చే అనర్ధాలను వివరించి, పిల్లలు సోదరి సోదర భావాలతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. హెచ్ ఓ డాక్టర్ ఎం విజయ్, హెచ్‌ఈఓ ఎస్ బ్రహ్మానందం, హెచ్‌ఈఓ పి శ్రీధర్, ఉపాధ్యా యురాలు జి భవాని, వి రవీంద్ర, వాలంటర్ జి రిబ్కా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పప్పు శనగ పంటను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త



విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారి కట్ల పెదారికట్ల గ్రామాల్లో రైతులు సాగు చేసిన పప్పు సెనగ పంటను శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కే వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు శనగ పంటలు పచ్చ పురుగు ఎండు తెగులు ఆశించే ప్రమాదం ఉందని వాటి నివా రణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆ గ్రామాల రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారిని కే ప్రసన్న రంగలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు ఉన్నారు.

పంటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మిచౌంగ్ తుఫాను వల్ల కురిసిన వర్షాల నేపథ్యంలో ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం దోర్నాల మండలంలోని బొమ్మలాపురం మరియు నల్లగుంట్ల గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న అరటి మరియు మిరప పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. మిరప పంట కు 19:19:19 లేదా 13-0-45 లేదా యూరియా వంటి పోషకాలను పంటపై పిచికారి చేయాలని తెలిపారు. వాలిపోయిన, పడిపోయిన మొక్కలను మట్టి ఎగదోసి చక్కగా నిలబెట్టాలని సూచించారు. భూమిలోని సూక్ష్మ పోషకాలు అందుబాటు లేకుండా పోతాయని కావున రైతులు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున వారం వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ తుఫాను వలన కురుస్తున్న అధిక వర్షాలు నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా అధికారులకు తెలియజేస్తున్నామని ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఆర్బీకే సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేస్తున్నామని పై అధికారులకు తెలియపరుస్తున్నామని తెలియజేశారు.

అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం తెలపాలి

ఎస్సై జి కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లు తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్సై జి కోటయ్య తెలిపారు. శుక్రవారం పెద అలవలపాడు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడుతూ ప్రజలు పోలీస్ సేవలను అవగాహన పరుచుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మీ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా పేకాట జూదం బెల్ట్ షాపులు నిర్వహించినా సమాచారం అందించాలని సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ముఖ్యంగా ఇంటి నుండి విహారయాత్రలకు వివాహ శుభకార్యాలకు బంధువుల ఊర్లకు వెళ్లేవారు ముందుగా పోలీసులకు తెలియపరచాలని అన్నారు. అదేవిధంగా విలువైన వస్తువులు బ్యాంకులో లాకర్స్ నందు భద్రపరుచుకోవాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో భాగంగా పోలీసులతో మమేకమై స్నేహభావంతో మెలగాలని ఆకాంక్షించారు. స్థానిక ఎస్సై మొబైల్ నెంబర్ 9121102213కు లేదా 100 కి సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రెండు బైక్ ల ఢీ, ఒకరి మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీ కొని ఒకరు మృతి చెందగా, ముగ్గురు తీవ్ర గాయాల పాలైన సంఘటన మండలంలోని కవలకుంట్ల గ్రామ సమీపంలో శుక్రవారం జరిగింది. ఎర్రగొండపాలెం నుండి పుల్లల చెరువు, పుల్లల చెరువు నుండి ఎర్రగొండపాలెం వెళ్తున్న రెండు మోటార్ బైక్‌లు మండలంలోని కవల కుంట్ల వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మర్రి వేముల గ్రామానికి చెందిన కొమ్ము జాన్ ప్రకాష్ 27 అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలుకాగా 108 వాహనంలో ఎర్రగొండ పాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వీరిలో ఎనిబెర. యోహాను పరిస్థితి విషమంగా ఉంది. గుంటూరు ప్రజా వైద్యశాలకు తరలించారు ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వికసిత భారత్ సంకల్ప యాత్రలో బీజేపీ నేతలు

విశాలాంధ్ర-కంభం : వికసిత భారత్ సంకల్ప యాత్ర కంభం మండలం నర్సిరెడ్డి పల్లి లో శుక్రవారం జరిగిన కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి. వెంకట రామాంజనేయులు జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ కార్య దర్శి రమణ పాల్గొనడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు భవనాసి. వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు తెలుసు కొని వినియోగించుకోవాలని,అంతే కాకుండా కేంద్రం ప్రవేశ పెట్టిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ప్రారంభించారని ఈ పథకంలో 18 రకాల చేతి వృత్తులు చేసే వారు అర్హులు అని వారు స్థానిక మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 15 రోజులు ఉంటుంది. అని రోజుకు 500 ఇస్తారు అని ట్రైనింగ్ తరువాత పరికరాలు కొనుగోలుకు 15000 ఇస్తారు అని తరువాత 100000 ఇస్తారు అని కావున అర్హులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ మధ్య కురిసిన మిచౌంగు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను దర్శి డివిజన్ వ్యవసాయ ఏడి బాలాజీ నాయక్ పరిశీలించారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో శుక్రవారం దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి చేలో నీరు ఉన్నట్లయితే బయటకు పంపించాలన్నారు. వరి పంటపై ఉప్పు నీటిని పిచికారి చేయాలన్నారు. వరి పొలం మధ్యలో చిన్న కాలువ ఏర్పాటు చేసి నీరు లేకుండా చేసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్యాలయంలోవ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు. పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, ఎంపీఈవో నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో కామూరి లింగారెడ్డి కుమారుడు రవీంద్రారెడ్డి, జీవన సుప్రియలకు వివాహ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం పెద్ద పోస్ట్ ఆఫీస్ ప్రక్కన న్యాయవాది శేషశయనారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్దునికి ఫించన్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామంలో సీమోను (105 సం) అనే వృద్దుడు సరైన వసతి లేని పక్షంలో అనారోగ్యంతో జీవనం సాగిస్తు న్నారు. అది గమనించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వృద్దునికి బ్రతికి ఉన్నంతవరకు శాశ్వత పింఛన్ అమ్మ ఫౌండేషన్ తరపున అందిస్తామని స్థానికుల ఆధ్వర్యంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం డిసెంబర్ నెల పింఛన్ అమ్మ ఫౌండేషన్ సభ్యుడు పప్పిశెట్టి వీరేంద్ర బాబు వృద్దుడు ఉండే ప్రదేశానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా బొర్రా ఈశ్వర కుమార్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 17 నెలలుగా వృద్దుని పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు, పపిషెట్టి వీరేంద్ర బాబు, బొర్రా ఈశ్వర్ కుమర్, తదితరులు పాల్గొన్నారు.

శివనగర్ కాలనీలో మౌలిక వసతులు లేవు

విశాలాంధ్ర-కనిగిరి : శివనగర్ కాలనీలో తాగునీరు, వీధి దీపాలు, సైడ్ కాలవలు లేక అల్లాడుతున్నామని తమ సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని శివనగర్ కాలనీ ప్రజలు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ ఉగ్ర వద్ద తమ ఆవేదనను వెలిబుచ్చారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ శివనగర్ కాలనీలో మన ఊరు మన ఉగ్ర, భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని జరిగింది. ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షిత జలాలు అందిస్తానని, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం తో పాటు పక్కా గృహాలను మంజూరు చేయిస్తానని డాక్టర్ ఉగ్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, వి.వి.ఆర్ మనోహర్‌రావు, పచ్చవ చంద్రశేఖర్, పాలూరి సత్యం, ఈదర రవికుమార్, కనిగిరి మనోహర్రావు, బుల్ల బాల బాబు, నజీముద్దీన్ తెదేపా నాయకులు మహిళలు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు అండగా టయోటా కిర్లోస్కర్ మోటార్స్

విశాలాంధ్ర-ఒంగోలు : కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) చెన్నై మరియు ఆంధ్ర ప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ,గుంటూరు) ప్రభావిత మైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు మరియు మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది.

టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లోని స్ట్రాటజిక్ బిజినెస్ యూనిట్ (సౌత్ జోన్) వైస్ ప్రెసిడెంట్ తకాషి టకామియా మాట్లాడుతూ, "ఈ సవాలు సమయాల్లో, మేము మా కస్టమర్‌లు మరియు వారి కుటుంబాల భద్రత మరియు శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్నాము. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఉత్పన్నమయ్యే ప్రతికూల పరిస్థితుల వల్ల మా వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మేము చర్యలు తీసుకుంటున్నాము. అంకితమైన కస్టమర్ హెల్ప్‌లైన్ సేవలతో పాటు, ప్రత్యే కంగా అమర్చబడిన Hilux వాహనాల మద్దతుతో ప్రభావితమైన కార్ రెస్క్యూ కార్యకలాపాలు కూడా అందించబడుతున్నాయన్నారు. టొయోటా కస్టమర్లు టొయోటా హెల్ప్‌లైన్ డెస్క్ ద్వారా ఏదైనా సహాయం కోసం సంప్రదించవచ్చు, ఇది 24/7 అందుబాటులో ఉంటుంది. చెన్నై: లాన్సన్ టొయోటా కాల్ సెంటర్ 044-40008000బీ హర్ష టొయోటా కాల్ సెంటర్ 044-39997999, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల వారీగా:లక్ష్మి టొయోటా: విజయవాడ ం91-733110 0587; గుంటూరు ం91-73311 00725, ఒంగోలు ం91-733110 0750, హర్ష టొయోటా: నెల్లూరు ం91-9704567 129/9704567120; తిరుపతి ం91-8008203669/8008203869.

వివాహ వేడుకలో చేరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : హైదరాబాద్‌లోని కెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గడ్డం వారి వివాహ వేడుకల్లో నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.గిద్దలూరు పట్టణానికి చెందిన కంటి వైద్యులు గడ్డం మోహన్ రెడ్డి, సరస్వతి దంపతుల కుమారుడు డాక్టర్ సాయి సందీప్‌రెడ్డి, డాక్టర్ నవ్యరెడ్డిల వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని నవ వధూవదులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటి కేసులు, డీఎస్పీ స్థాయి అధికారి ఇన్వెస్టిగేషన్ చేసే మహిళా సంబంధిత కేసులు, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, రేప్, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు మరియు ఇతర కేసులపై శుక్రవారం జిల్లా పోలీసు కార్యాల యంలో ఒంగోలు డీఎస్పీతో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదు చేసిన కేసులను ఎస్పీ గారు సమీక్షించి, ఆయా కేసుల దర్యాప్తు, పురోగతి, ముద్దాయిల అరెస్ట్, చార్జిషీటు దాఖలు చేసే విషయాలలో తగిన సూచనలు, మార్గదర్శకాలు తెలియజేసారు. వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసుల పెండింగ్ కు గల కారణాలను డిఎస్పీ ని ఆరా తీసి పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగిన వెంటనే సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయా లని, సమగ్ర దర్యాప్తు చేపట్టి సరైన సాక్ష్యాధారాలతో నిందితు లను అరెస్ట్ చేయాలని, సంబంధిత ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, డాక్యుమెంట్స్ త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, నిందితులకు సరైన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, మరోవైపు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడడంతో పాటు చట్ట ప్రకారం వారికి రావలసిన పరిహారం వీలైనంత తొందరగా అందేలా పకడ్బ ందీ చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే డిఎస్పీ స్థాయి అధికారి ప్రత్యేక దర్యాప్తు చేస్తున్న రేప్/పోక్సో, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, చీటింగ్, భౌతిక దాడులు, రోడ్డు యాక్సిడెంట్లు మరియు ఇతర కేసులను కూడా సమీక్షించి తగిన సూచనలు, సలహాలు జారీ చేసారు. ఆయా కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని, సమగ్ర దర్యాప్తుతో ఆధారాలు సక్రమంగా, శాస్త్రీయ పద్ధతులలో సేకరించాలని, సంబంధిత ఆర్ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్‌ను త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని సూచించారు.

నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది

జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఒంగోలు మండల పరిధిలోని వెంగముక్కలపాలెం గ్రామంలో దెబ్బతిన్న పొగాకు, మిరప పంటలను స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాడ సుజాతలతో కలిసి ఆయన పరిశీలించారు. పంట నష్టం వివరాలను రైతులతో మాట్లాడి వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావంతో ఈ నెల 5,6వ తేదీలలో విస్తారంగా వర్షాలు కురిశాయని, దీని వలన పొలాలలో నీరు నిలిచి పంటలు దెబ్బ తిన్నాయన్నారు. అలాగే తీవ్రమైన గాలుల వలన కూడా పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. ప్రధానంగా వరి, మిరప, శనగ, పొగాకు, మినుము వంటి పంటలతోపాటు అరటి వంటి ఉద్యాన పంటలకు కూడా నష్టం వాటిల్లిందన్నారు. వరి ధాన్యం 4000 హెక్టార్లు, మిరప పంట దాదాపు 2300 హెక్టార్లు, అరటి తోటలకు సుమారు 200 హెక్టార్ల వరకు నష్టం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొక్కదశలోనే నీరు నిలవడం వల్ల 4500 ఎకరాలలో శనగ పంట కుళ్లి పాడైపోయిందని చెప్పారు. ప్రాథమిక దశలోనే పాడైపోయిన పంటకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. పొగాకు పంటకు పదివేల హెక్టార్లలో నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీతోపాటు బీమా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తడిచిన ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జరిగిన నష్టానికి సంబంధించిన ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులెవరూ అధైర్యపడవద్దని, అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుం దని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, ఒంగోలు తహశీల్దార్ మురళి, వ్యవసాయ, ఉద్యానవన శాఖమండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మోదీ, జగన్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

– పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు. గనిరాజు

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ప్రకాశం జిల్లా 16వ మహాసభ శుక్రవారం ఒంగోలులో స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్ (కా. జార్జి -జంపాల నగర్)లో జరిగింది. ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన గనిరాజు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావాజలంతో నింపడానికే నూతన జాతీయ విద్యావిధానం -2020 తెచ్చిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని అన్నారు. నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోతుందని అన్నారు. మరోప్రక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, దేశాన్ని ఆదాని, అంబాని వంటి కార్పొరేట్ సంస్థలకు కట్ట బెడుతున్నారని అన్నారు. మోదీ అడుగుజాడల్లో రాష్ట్రంలో జగన్ సర్కార్ నడుస్తున్నదని అన్నారు. కేజీ టు పీజీ వరకూ విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదిస్తున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,ఇబిసి, మైనార్టీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ను దూరం చేసే 77 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ విద్యా సాధన కోసం, సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలని గనిరాజు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 120 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కోటి, చిన్ను, కిషోర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మన్నం రమణయ్యను అభినందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-పామూరు : టీడీపీ సోషల్ మీడియా యాప్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను, యాప్ ద్వారా ప్రజలకు చేరవేస్తున్న మన్నం రమణయ్యను టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ లేకను పంపారు. మన్నం రమణయ్య తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అధికార పార్టీ అన్యాయాలను ప్రజలకు చేరా వెయ్యలా చేస్తూ పదివేల పాయింట్లు సాధించడం పట్ల చంద్రబాబు అభినం దనలు పంపారు. రానున్న ఎన్నికలలో కనిగిరి ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం తాను అహర్నిశలు శ్రమించి విజయానికి కృషి చేస్తానని రమణయ్య తెలిపారు.

నేడే శ్రీ అయ్యప్పస్వామి వారి నగరోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం రాత్రికి హరిహర సుత అయ్యప్పస్వామి వారి నగరోత్సవం మహా పడి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియచేసారు. 09.12.2023 శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, గణపతి పూజ, మండపారాధన తదుపరి ఋత్వికుల వేద మంత్రాలతో మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు, అర్చనలు మంగళ నీరాజనాలు, ఆశీర్వాదాలు, ప్రసాద వినియోగం అనంతరం సర్వ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

అయ్యప్పస్వామి నగరోత్సవం :- ప్రతి ఏటా అత్యంత వైభవంగా సర్వ దీక్ష స్వాములు, చిన్నారుల, మహిళల, జ్యోతులతో నిర్వహించే శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం శనివారం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు భక్తులకు తెలియచేసారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి ప్రారంభం అయ్యి చీమకుర్తి ప్రధాన రహదారి కుండా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుంది అని నిర్వాహకులు తెలిపారు.

మహా పడి భజన,స్వాములకు భిక్ష :- సోమవారం నగరోత్సవం అనంతరం రాత్రి 9 గంటలకు సర్వ దీక్షా స్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులచే శ్రీ అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహిస్తునట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతినిధుల తెలిసిందే. **సర్వ దీక్షా స్వాములకు,భక్తులకు ఆహ్వానం :-** శనివారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే శ్రీ అయ్యప్పస్వామి అభిషేకాలు, నగరోత్సవం, మహా పది పూజ కార్యక్రమంలో సర్వ దీక్షా స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవ దేవుని ఆశీస్సులతో స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

గర్భిణీలకు భోజన సదుపాయం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న భోజనము కురిచేడు లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం భోజన సదుపాయం కలిగించడం జరిగింది. లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ హాజరై సహాయ సహకారాలు అందించారు. స్థానిక జువెలరీ షాపు యజమాని దేవతి నాగేంద్రబాబు వారి భార్య రమ్యశ్రీ ఆర్థిక సహాయంతో సుమారు గర్భిణీ స్త్రీలకు 200 మందికి మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించారు. ప్రతి నెల 9వ తారీఖున గర్భిణీ స్త్రీలకు స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పరీక్షలు నిర్వహిస్తుంటారని వీరికి బీపీ షుగర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తూ ఉంటారని వారు ఎంతో సుధీర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారని వారి వారికి మధ్యాహ్న భోజనం కు ఇబ్బందులు పడుతున్నట్లు లైన్స్ క్లబ్ వారు గుర్తించి వారికి ప్రతినెల దాతలు సహాయంతో మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణారావు మాజీ అధ్యక్షులు జేబి రామారావు డైరెక్టర్లు ఇందూరి వెంకట నర్సిరెడ్డి ఆర్ వి ఎస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం ఎస్సై, సీఐను సస్పెండ్ చెయ్యాలి

– దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సై, సీఐల చేతిలో అవమానించబడి ఆత్మహత్య ప్రయత్నం చేసిన మాదిగ యువకుడు వేసుపోగు మోజెస్ ఘటనలో యర్రగొండపాలెం ఎస్సై రాజేష్ మరియు సీఐ మారుతీ కృష్ణలను వెంటనే సస్పెండ్ చెయ్యాలని దళిత నేత నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. యర్రగొండపాలెంలో జీవించే వేసుపోగు మోజెస్ పై ఎటువంటి క్రిమినల్ కేసులు లేకున్నా పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ పేరుతో ఖాకీ కోటింగ్ ఇచ్చారన్నారు. మోజెస్ కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చిన తండ్రి సమాజంలో గౌరవంగా జీవించే పాస్టర్‌ను కూడా అవమానించి దుర్భాషలాడుతున్నారు. ఏ తప్పు చెయ్యని తననే కాకుండా తన వల్లన తన తండ్రిని కూడా ఎస్సై, సీఐలు దూశించి అవమానించారనే బాధతో మోజెస్ పోలీస్‌స్టేషన్ ఎదుటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయతించడం ఖాకీ దౌర్జన్యానికి నిదర్శనం అన్నారు. దళితులని హత్య చేసిన అగ్రకులాల ముద్దా యిలను హత్య ఎలా ఎవరెవరు చేసారో కూడా డీఎస్పీలు సైతం ఇంట్రాగేషన్ చెయ్యడం లేదన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ నిర్వహిస్తున్న దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ నియోజక వర్గంలో అదే సామాజిక వర్గానికి చెందిన వేసుపోగు మోజెస్ మరియు అతని తండ్రి పై కూడా పోలీస్ ఆమనీవియా చర్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలన్నారు. సాధార ణంగా ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఆయన కులస్థులను ఎవరు పోలీస్ అధికారులు కొట్టిన ఘటనలు ఉండవన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ పోర్జరీ కేసులు నమోదు అయ్యి సంవత్సరం ఐనా రెడ్డీ కులస్థులను అరెస్ట్ చెయ్యరన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ నియోజకవర్గ కేంద్రంలో దళిత యువకుడు మోజెస్ పై పోలీస్ అమానుష దాడి దళితుల మేనమామ జగన్ పాలనలో దళితుల దుస్థికి నిదర్శనమన్నారు. అగ్రకుల నేరస్థులకు గొడుగు పడుతూ దళితులను చిత్ర హింసలు గురి చేస్తూ వారి చావుకి కారణం అవుతున్న యర్రగొండపాలెం ఎస్సై మరియు సీఐలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించి వెంటనే సస్పెండ్ చెయ్యాలన్నారు. దళితుని ఆత్మహత్య ఘటన పై ఎస్సీ ఎస్టీ డీఎస్పీ చే విచారణ జరిపించాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేయారు.

విద్యార్థినిపై ఉపాధ్యాయుడు అసభ్య ప్రవర్తన

- అడ్డొచ్చిన సోదరుడుపై కత్తితో దాడి
- విచారిస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - దోర్నాల : దోర్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాస ప్రసాద్ అదే స్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు ఇంటికి పిలిపించుకోవడం జరిగింది .ఇది తెలుసుకొని ఇంటికెళ్లిన ఆ విద్యార్థిని సోదరుడు బాజీ పై ఉపాధ్యాయుడు శ్రీనివాస ప్రసాద్ కత్తితో దాడి చేశాడు. దీంతో స్థానికులు అందరూ పోలీసుల సమాచారం అందించారు. పోలీసులు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకున్నారు. జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయగా విచారణకు ఆదేశించారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినికి పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు ఆ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు ,స్కూలు అయిపోయిన తర్వాత ఇంటికి తీసుకెళ్లటం అనుమానానికి దారి తీస్తుంది. దీంతో విద్యార్థిని సోదరులు వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ నీటి వద్దకు వెళ్లగా బాలిక అక్కడే ఉంది దీంతో ఉపాధ్యాయునికి విద్యార్థిని తెలియదు విద్యార్థిని బంధువులకు ఘర్షణ జరిగింది. పోలీసులు ఉపాధ్యాయులు తీసుకొని విచారిస్తున్నారు.

ప్రభుత్వ ఖాజీనీ తొలగించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో ప్రభుత్వ ఖాజీగా పని చేస్తున్న షేక్ నాయబ్ రసూల్‌ని తొలగించాలని గిద్దలూరు పట్టణంలోని అన్ని మసీదుల పెద్దలు, మండలంలోని మసీదు పెద్దలు శుక్రవారం పెద్ద మసీదు నుండి ర్యాలీగా తాలూకా కార్యాలయం వెళ్లి తహసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఖాజీ నాయబ్ రసూల్ నికా పుస్తకాల కొరకు రూ.4 వేలు నుంచి,7 వేలు వసూలు చేస్తున్నాడని,అలాగే బీసీ ఈ కులం సర్టిఫికెట్ల కొరకు పేద విద్యార్థులు, విడోల నుండి రూ. 200 నుండి 500 వరకు వసూలు చేస్తున్నాడని,డబ్బులు ఇవ్వకపోతే సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. గత పది రోజుల ముందు కొమరోలు అమ్మాయిని, గిద్దలూరులో తన ఆఫీసు నందు బాల్య వివాహము జరిపి వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గిద్దలూరు హాజీ నాయబ్ రసూల్ నీ తొలగించాలని రాష్ట్ర మైనారిటీ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదిక పంపి మండల ముస్లిం ప్రజలను ఖాజీ బారి నుండి కాపాడాలని కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అభివృద్ధి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడిసె మహబూబ్ బాషా,షేక్ మహబూబ్ హుస్సేన్,షేక్ మహబూబ్ పీరా, ఆశిక్,షేక్ రసూల్,షేక్ బాషా,షేక్ అలీ,అన్ని మసీదుల ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

దామచర్ల ఆధ్వర్యంలో కార్తీక సమారాధన

విశాలాంధ్ర-ఒంగోలు : కార్తీకమాసం సందర్భంగా కొత్తపట్నం వద్ద నల్లూరి గార్డెన్స్‌లో దామచర్ల జనార్దన్ సతీమణి నాగసత్యలత ఆధ్వర్యంలో ఒంగోలు నియోజకవర్గ మహిళలందరికీ కార్తీక మాస వన సమారాధన (వన భోజనాలు) ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా దామచర్ల జనార్దన్ పాల్గొని మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో టి.అరుణ, పొడపాటి తేజస్విని, నిడమానూరు పావని, పువ్వాడ ఉషారాణి,గోరంట్ల అనురాధ, కే కుసుమ కుమారి,నాలం నరసమ్మ, ఆర్ల వెంకట రత్నం,పి సునీతా,బోట్లపల్లి మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

ఎంపీపీ కడప లక్ష్మి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మండలంలోని తంబళ్లపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో శుక్రవారం నవ్య ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు మండలంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యంగా మధ్య,దిగువ తరగతి ప్రజలు అభివృద్ధి చెందాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆమె అన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైసీపీ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో గ్రామపంచాయతీ సర్పంచ్ శిరుమాని రామాంజనేయులు, ఉపసర్పంచ్ కొత్తకోట శ్రీనివాసులు, మండల వైసిపి సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ పులి రామకృష్ణా రెడ్డి, మండల జె.సి.ఎస్ కన్వీనర్ బి ఓబుల రావు, ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ వైసీపీ నాయకులు శీలం శివారెడ్డి, కటారి కృష్ణ యాదవ్, బుడ్డన్న, తిరుమలయ్య, వాలంటీర్స్, గృహ సారథులు, సచివాల యకన్వీనర్లు, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

పంటలలోని నీటిని బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేయండి

దర్శి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు వెంకటరెడ్డి, శివ

విశాలాంధ్ర-పీసీపల్లి : మిచౌంగ్ తుఫాన్ కారణంగా నీరు నిలిచిన పంట పొలాలలో నీటిని తక్షణం బయటికి వెళ్లే విధంగా రైతు సోదరులు ఏర్పాట్లు చేసుకోవాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు టి వెంకటరెడ్డి ఎం శివ లు అన్నారు. శుక్రవారం మండలంలోని తలకొండపాడు రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతు సోదరులు సాగుచేసిన పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏడాది శనగ మిర్చి కంది వరి పొగాకు బొబ్బర మినుము మొదలుపంటలను సాగు చేశారని తుఫాన్ ప్రభావంతో పొగాకు సెనగ మిరప కంది పంటల్లో ఎక్కువగా నీరు చేరి ఉందని ఆ పంటలలో మొదలు వద్ద ఉన్న మురికి నీటిని తక్షణమే బయటకు పంపించి 5 శాతం ఉప్పు ద్రావణమును పిచికారి చేసుకోవాలన్నారు. తడిసిన విత్తనానికి పైరుకు అగ్గి తెగులు గింజ నల్ల మొదలైన వ్యాధులు సోకకుండా వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. మిరప పంటలకు నీరు నిలిచిన ప్రాంతంలో మొక్కలకు మాంకోజబ్ కార్బండజం లీదర్ నీటికి రెండు గ్రాములు చొప్పున మొక్క మొదల్లో ద్రావణాన్ని పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి ఏఈఓ పుల్లయ్య వీఏఏ కళ్యాణ్ రైతు సోదరులు పాల్గొన్నారు.

బాధిత మత్స్యకారులందరికి సహాయం అందించండి

విశాలాంధ్ర - చీరాల : దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహించలేదన్న చందంగా అధికారుల తీరుందని తుఫాను వచ్చి తీవ్ర ఇబ్బందులు మత్స్య కారులు ఎదుర్కొంటుంటే సహాయం మాత్రం కొందరికే ఇచ్చారని వాడరేవు పంచాయతీ మత్స్యకారులు ఆరోపించారు. శుక్రవారం వాడరేవులో 450 కుటుంబాల మత్స్యకారులకు తుఫాను ఆర్థిక సహాయం అందించలేదని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వాడరేవు మత్స్యకారులు మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని తుఫాను బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించమని నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే వాడరేవులో ఉన్న బాధిత 500ల కుటుంబాలలో అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి కేవలం యాభై కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారన్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ ఇంచార్జి మద్దులూరి మాల కొండయ్య, జనసేన నాయకులు ఆమంచి శ్రీనివాసరావు అలియాస్ స్వాములు బాధితుల వద్దకు వచ్చి అండగా ఉంటామని ప్రభుత్వం బాధితులందరికి సహాయం చేసేలా జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిద్దమని అధైర్య పడవదన్నారు.